క్లుప్తంగా

మాజీ సర్పంచ్ మృతి


అమరపు సన్యాసి నాయుడు(ఫైల్)

తెర్లాం: పాములవలస గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ అమరపు సన్యాసి నాయుడు(63) మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈయన గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయనకు భార్య, ఇద్దరు వివాహితులైన పిల్లలు ఉన్నారు. సన్యాసినాయుడు మృతి విషయం తెలుసుకున్న మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు ఆయన భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

గోసంరక్షణ అందరి బాధ్యత


గోశాలలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో బ్రహ్మకుమారీలు

బొబ్బిలిరూరల్: గోవులను సంరక్షించడం అందరి బాధ్యతని బొబ్బిలి ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఇన్ చార్జ్ రాజేశ్వరి అక్కయ్య అన్నారు. మండలంలోని దిబ్బగుడ్డివలసలో నిర్వహిస్తున్న వేణుగోపాల గోసంరక్షణ కేంద్రాన్ని బ్రహ్మ కుమారీలు బుధవారం సందర్శించారు. గోవులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరి అక్క య్య మాట్లాడుతూ హిందూ పురాణ, ఇతిహాసాల్లో గోవుకు ప్రత్యేక స్థానం ఉందని, వాటిని రక్షించుకోవాల్సిన పరిస్థితి నేడు వచ్చిందన్నారు.గోవులను సంరక్షించలేని వారు వాటిని ఇక్కడి కేంద్రానికి దానం ఇస్తే సంరక్షణ బాధ్యతను తాము తీసుకుంటామన్నారు. ఎస్టీఓ పద్మనాభం, చందునాయుడు, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సౌండ్ సిస్టం వితరణ


సౌండ్ సిస్టం పరికరాలు అందజేస్తున్న దాతలు

బాడంగి: స్థానిక ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రానికి బూసాయివలస గ్రామానికి చెందిన వెంకటేశ్వర బోర్‌వెల్స్ యజ మాని శ్రీను, అనూష దంపతులు రూ.20వేల విలువైన సౌండ్ సిస్టం పరికరాలు, ఫ్యాన్లు సమకూర్చారు. హెచ్ఎం సత్యనా రాయణకు బుధవారం వాటిని అందజేశారు. దాతకు హెచ్ఎంతో పాటు భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లిఈశ్వరరావు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

అరుదైన శస్త్రచికిత్స


మహిళ కడుపునుంచి తొలగించిన కణితి

రాజాం: పట్టణంలోని అమృత హాస్పిటల్‌లో వైద్యులు బుధవారం అరుదైన శస్త్రచికిత్స నిర్వహించారు. ఆస్పత్రికి ఈనెల 5న సరస్వతి అనే మహిళ కడుపునొప్పితో బాధపడుతూ వచ్చింది. ఈమెకు వైద్యపరీక్షలు నిర్వహించి, స్కానింగ్ చేసిన వైద్యులు కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఆరోగ్య శ్రీ పథకానికి దరఖాస్తు చేయించారు. ఆస్పత్రి గైనిక్ వైద్యురాలు సూర్యశైలజతో పాటు వైద్యబృందం ఆమెకు బుధవారం ఆపరేషన్ చేసి, కడుపులో ఉన్న ప్రమాదకరమైన 5 కిలోల కణితిని తొలగించారు. ఈప్రాంతంలో ఇటువంటి ఆపరేషన్ ఇదే ప్రథమమని ఆస్పత్రి ఎండీ డాక్టర్ గార రవిప్రసాద్ వెల్లడించారు. ప్రస్తుతం సరస్వతి ఆరోగ్యంగా ఉందని చెప్పారు.

ఎన్‌సీసీతో క్రమశిక్షణ



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

రాజాం సిటీ: ఎన్‌సీసీతో క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని శ్రీకాకుళం 14 ఆంధ్రా బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ శశాంక్ క్షుహ్వాహ అన్నారు. స్థానిక జీఎంఆర్ ఐటీలో గత పదిరోజులుగా నిర్వహించిన ఎన్‌సీసీ క్యాంపు బుధవారంతో ముగిసింది. ఈ క్యాంపులో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం జిల్లాల నుంచి 487 మంది పురుషులు, 129 మంది స్త్రీ ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు. శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. లెఫ్టినెంట్ కల్నల్ ప్రదీప్, జీఎంఆర్ వీఎఫ్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ డాక్టర్ జె.గిరీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి.ప్రసాద్, స్టూడెంట్స్ డీన్ వి.రాంబాబు, పీడీ బీహెచ్.అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

మృతదేహం తరలింపు మహా భారం..!

- రాజాం ఏరియా ఆస్పత్రిలో అందుబాటులో లేని మహాప్రస్థానం వాహనం
- మృతదేహాల తరలింపునకు ఇక్కట్లు
- ప్రైవేటు అంబులెన్స్‌లు, వాహనాలకు డబ్బులు చెల్లించలేక బాధిత కుటుంబాల అవస్థలు

రాజాం ఏరియా ఆస్పత్రి వివరాలు

ఆస్పత్రిలో పడకల సంఖ్య: 100	వైద్యులు: 22 మంది
సిబ్బంది: 33 మంది	రోజూ సగటున నమోదయ్యే ఓపీ: 520
నెలకు సగటున డెలివరీలు: 22	
తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం: 01	


రాజాం ఏరియా ఆస్పత్రి

రాజాం: ఆరు మండలాల ప్రజలకు ఆధారమైన రాజాం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మహాప్రస్థానం అంబులెన్స్ వాహనం అందుబాటులో లేకపో వడంతో మృతదేహాలను తరలించేందుకు బాధిత కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారు.ప్రమాదాలబారిన పడిన వారు, సాధారణ, విషజ్వ రాలతో పాటు ధీర్ఘకాలిక రోగాలు, పలు అనారోగ్య సమస్యలతో రోజూ అనేక మంది ఈ ఆస్పత్రిలో చేరుతుం టారు. ఇక్కడ వైద్యసేవలు పొంది మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు కొందరైతే, నయమై ఇంటికి క్షేమంగా చేరే వారు మరికొందరు. కొందరు రోగులు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. మృతదేహాలను తమ గ్రామాలకు తరలించేందుకు బాధిత కుటుంబీకులు అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి, అధిక మొత్తం చెల్లించాల్సి వస్తోంది.

ప్రతీ నెల సగటున 12 మంది మృతి

ఈ ఏరియా ఆస్పత్రికి రాజాంతో పాటు రేగిడి, వంగర, సంతకవిటి, జి.సిగడాం, పొందూరు, తెర్లాం మండలాల ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. ఈ ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరిగినా, అనారోగ్య సమస్యలతో సతమతమౌతున్నా ఇక్కడకే వస్తుంటారు. చికిత్స పొందుతూ నెలకు సగటున 12మంది మృతి చెందుతుంటారు.మృతదేహాలను ఇంటికి తీసుకెళ్లాలంటే ఇక్కడ ప్రైవేట్ అంబులెన్స్‌లకు అధిక ధరలు చెల్లించాలి. ఆస్పత్రి నుంచి 5 కిలోమీటర్ల వరకు రూ. 2 వేలు, 5 నుంచి 10 కిలోమీటర్ల వరకు రూ. 2,500లు, 10 కిలోమీటర్ల నుంచి 20 కిలోమీటర్ల వరకు రూ.3 వేల నుంచి రూ.4 వేలు చెల్లించాలి. కార్ల ద్వారా మృతదేహాలు తరలించాలంటే ఈ ధర కాస్తా అధికంగా ఉంటుంది. ఆటోల్లో మృతదేహాలను తరలించే ప్రక్రియకు ఈ ప్రాంతంలో స్వస్తి చెప్పేశారు. చివరి సమయంలో ఇంటి వద్ద మందులు కొనుగోలుచేయలేక, ఫ్యామిలీ వైద్య సేవలు అటకెక్కడంతో చాలా గ్రామాల్లోని వృద్ధులు, ధీర్ఘకాలిక రోగులు ఇక్కడి ఆస్పత్రిలో చేరుతున్నారు. వీరు కాలం చేసిన తర్వాత ఆయా కుటుంబాలు ఈ మృతదేహాలను గ్రామాల్లోని మరుభూములకు తరలించేందుకు వాహనాలకు అధిక చార్జీలు చెల్లించలేక చతికిలపడుతున్నారు.

మహా ప్రస్థానాల మాటేలేదు...

సార్వత్రిక ఎన్నికల ముందు రాజాం ఏరియా ఆస్పత్రి అభివృద్ధి బాధ్యత మాదేనని, అధికారంలోకి వచ్చిన తర్వాత మరిన్ని సేవలు తీసుకొస్తామని చెప్పిన కూటమి నేతలు ప్రస్తుతం ఆస్పత్రి వైపు చూడడం మానేశారు. ఆస్పత్రికి మహా ప్రస్థానం వాహనాలు అవసరమని గతంలో రాజాం పట్టణానికి చెందిన పలు సామాజిక సేవా సంఘాలు, కార్యకర్తలు రాజకీయ నాయకుల దృష్టిలోపెట్టారు. అయితే ఇంతవరకూ ఒక్క వాహనాన్ని కూడా ఆస్పత్రికి కేటాయించలేదు. దీంతో ప్రైవేటు అంబులెన్స్‌లే బాధిత కుటుంబాలకు గత్యంతరంగా మారాయి.

ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టాం..



ఆస్పత్రికి మహా ప్రస్థానం వాహనాలు అవసరమని ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టాం. వాహనాలు కేటాయించాలని ప్రతిపాదనలు చేసి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ దృష్టికి కూడా తీసుకెళ్లాం. కమిటీ నిర్ణయాలు అనంతరం వాహన సేవలు లభించే అవకాశం ఉంది.ప్రైవేటు వాహనాల ద్వారా మృతదేహాలు తరలించాలంటే బాధిత కుటుంబాలకు ఇబ్బందిగానే ఉంటుంది.

– కె.హరిబాబు, రాజాం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్, రాజాం.

కరువు, చంద్రబాబు కవల పిల్లలు

- మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు


కాకర్లవలస వద్ద పెద్దగెడ్డ సాగునీటి కాలువను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి, తదితరులు

రామభద్రపురం: కరువు, ముఖ్యమంత్రి చంద్రబాబు కవల పిల్లలు అని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు విమర్శించారు. మండంలోని కాకర్లవలస వద్ద పెద్దగెడ్డకు సంబంధించిన సాగునీటి కాలువను బుధవారం ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా రాష్ట్రంలో గ్యారెంటీగా కరువు ఉంటుందని, చంద్రబాబు అంటేనే కరువుకు ప్రసిద్ధి అని గ్రామాల్లో నానుడి ఉందన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, కరువు జాడే లేదని గుర్తు చేశారు. పెద్దగెడ్డలో పూర్తిస్థాయిలో సాగునీరు ఉందని,మంత్రి సంధ్యారాణి సంబంధిత అధికారులతో కలిసి సాగునీరు విడుదల చేసి నాలుగు రోజులవుతున్నా..ఇప్పటికీ మండలం పరిధిలోకి సాగునీరు రాలేదని, చివరి ఆయకట్టుకు ఇంకెప్పుడు సాగునీరు అందుతుందని ప్రశ్నించారు. సాగునీటి కాలువ పూర్తిగా పూడికతో నిండిపోయి ఉందని,పూడిక తొలగించకుంటే నీరు విడిచిపెట్టినా చివరి ఆయకట్టు వరకు నీరు ప్రవహించే పరిస్థితి కనిపించడం లేదన్నారు. రైతులంటే మాకు ప్రాణం ,రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తాం,రైతుల కోసం ప్రాణాలైనా ఇస్తాం అని ప్రచారం చేసుకుంటున్న పాలకులు.. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదని విమర్శించారు. వరి సాగు సమయం మించి పోతుందని,ఇప్పటికీ పూర్తి స్థాయిలో వర్షాలు లేక వరి సాగు సాగుతుందో లేదోనని అన్నదాత ఆందోళన చెందుతున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. అన్నదాత ఆందోళనను అర్థం చేసుకుని పాలకులు త్వరగా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు,వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు పత్తిగుళ్ల ఏక్‌నాథ్, సీనియర్ నాయకుడు పతివాడ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రక్షాబంధన్


బ్రహ్మకుమారీస్ సభ్యుల నుంచి ఈశ్వరీయ ప్రసాదం అందుకుంటున్న డీఎస్పీ భవ్యారెడ్డి

బొబ్బిలి: రక్షా బంధన్ అందరికీ ఓ బంధం వంటి అవసరమనీ ఇటువంటి బంధాలు సమాజ శ్రేయస్సును కోరతాయని డీఎస్పీ జి.భవ్యారెడ్డి అన్నారు. బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయజ్ఞాన కేంద్రం సభ్యులు బుధవారం డీఎస్పీ భవ్యారెడ్డిని కలిసి రాఖీ కట్టారు. ఈశ్వరీయ ప్రసాదాన్ని అందించారు. ప్రజలంతా శాంతి సౌభాగ్యాలతో తులతూగాలని ఆమె ఆకాంక్షించారు. బ్రహ్మకుమారీస్ సంస్థ బొబ్బిలి బ్రాంచ్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయండి


రామమూర్తినాయుడిని సత్కరిస్తున్న యూటీఎఫ్ కార్యవర్గం

బొబ్బిలి: శాఖా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర డైరెక్టర్‌గా నూతనంగా ఎన్నికైన రౌతురామమూర్తి నాయుడును యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు కె.విజయ గౌరి కోరారు. యూటీఎఫ్ నాయకులు బుధవారం పట్టణంలో రామమూర్తినాయుడి ని కలిసి సత్కరించారు. గ్రంథాయాల అభివృద్ధిపై చర్చించారు. గ్రంథాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయించేలా, వసతులు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సిబ్బంది వేతనాలను 010 పద్దు కింద చెల్లించేలా చూడాలన్నారు. యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్, కేశవ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌పై దాడి అమానుషం


విలేకరులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు, తదితరులు

రేగిడి: రాష్ట్ర వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌పై టీడీపీ గూండాల దాడి అమానుషమని రాజాం నియో జకవర్గ వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కరణం శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల జెడ్పీటీసీ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుండడంతో నల్లగొండవారి పల్లెలో ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ గూండాలు దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు ఇలా బరితెగించి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కార్లు ధ్వంసం చేయడంతో పాటు ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడికి పాల్పడిన టీడీపీ గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ రాజాం నియోజకవర్గ మేధావుల సంఘం అధ్యక్షుడు కెల్ల మన్మథరావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కెంబూరు వెంకటేశ్వ రరావు, ఎంపీటీసీ కింజరాపు సురేష్, సర్పంచ్ మొయ్యి కృష్ణమూర్తినాయుడు, ముగడ రాముయాదవ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఫీవర్ సర్వే

రేగిడి: మండలంలోని వన్నలి, అక్కన్నఅగ్రహారం, గుల్లపాడు, ఉప్పర్నాయుడువలస, చాటాయివలస తదితర గ్రామాల్లో రేగిడి, బూరాడ పీహెచ్‌సీల ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు బుధవారం ఇంటింట ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామాల్లో జ్వరాలతో బాధపడుతున్నవారి రక్తనమూనాలు సేకరించారు. అవసరమైన వారికి మందులు అందజేసి ఆరోగ్య జాగ్రత్తలు సూచించారు.

సంక్షిప్తంగా...

9న మండల సర్వసభ్యసమావేశం

రాజాం సిటీ: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ లావేటి సులోచన అధ్యక్షతన ఈనెల 9న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించ నున్నట్టు ఎంపీడీఓ వి.శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు హాజరుకావాలని కోరారు.

11న తెర్లాంలో ఏపీజీఈఏ సమావేశం

బాడంగి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) పిలుపుమేరకు ఈనెల 11వ తేదీన తెర్లాం యూనిట్ ఉద్యోగుల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ యూనిట్ సంఘ కార్యదర్శి షేక్‌మెహ ర్నుషా బేగం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెర్లాం మండల పరిషత్ కార్యాలయంలో 'రండి టీతాగుతూ చర్చించుకుందాం' పేరిట నిర్వహించనున్న ఈ సమావేశానికి ఉద్యోగులంతా హాజరవ్వాలని కోరారు. ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు, సమస్యలపై జిల్లా సంఘం అధ్యక్షుడు కంది వెంకటరమణ,తెర్లాం యూనిట్ అధ్యక్షుడు సుదర్శనరావు పట్నాయక్ సమక్షంలో సమావేశంలో చర్చించనున్నట్టు పేర్కొన్నారు. సమావేశానికి యూనిట్‌స్థాయి ఉద్యోగులంతా హాజరు కావాలని కోరారు.

పి–4పై అవగాహన

బొబ్బిలిరూరల్: నిరుపేదలను గుర్తించి వారిని దత్తత తీసుకునే పి–4 విధానంపై సమగ్ర అవగాహన ఉండాలని మండల పరిషత్ కార్యాలయ ఏఓ అప్పారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్నీ శాఖల అధికార,సిబ్బందితో బుధవారం సమా వేశం నిర్వహించారు. పి–4 అమలు, విధివిధానాలపై అవగాహన కల్పించారు.నిరుపేద కుటుంబాలను ఆదుకుని వారిని బంగారు కుటుం బాలుగా తీర్చిదిద్దేందుకు ఈకార్యక్రమం రూపొందించినట్టు చెప్పారు. ఐసీడీఎస్,వెలుగు,అగ్రికల్చర్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది, ఏఎస్ఓ సురేష్ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి


మహిళా పోలీసులకు సూచనలు చేస్తున్న సీఐ అశోక్‌కుమార్

రాజాం సిటీ: గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది కృషి చేయాలని రాజాం టౌన్ సీఐ కె.అశోక్‌కుమార్ అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో వార్డు, గ్రామసచివాలయ మహిళా పోలీసులతో బుధవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. అలాగే కొత్తవ్యక్తులు అనుమాన స్పదంగా సంచరిస్తే పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాలు, కొత్తచట్టాలపై అవగాహన కల్పించాలని చెప్పారు.

నిషేధిత పాలిథిన్ సంచుల సీజ్

రాజాం: పట్టణంలో పలు వ్యాపార సంస్థలు, షాపుల్లో నిషేధిత పాలిథిన్ సంచుల వినియోగంపై మున్సిపల్ అధికారులు దృష్టిసారిం చారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.ప్రసాద్, సిబ్బంది బొబ్బిలిసెంటర్, మాధవబజార్, శ్రీనివాస రోడ్డు, అంబేడ్కర్ జంక్షన్ తదితర ప్రాంతాల్లోని దుకాణాలు, తోపుడుబండ్లు, మటన్, చికెన్ షాపుల్లో బుధవారం తనిఖీలు చేశారు. మొత్తం 13 కిలోల పాలిథిన్ సంచులను సీజ్‌చేసినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. విక్రయదారులకు అపరాధ రుసుం విధించామని చెప్పారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

రాజాం సిటీ: అగ్ని ప్రమాదాల నివారణపై స్థానిక బొబ్బిలి రోడ్డులోని వస్త్రపురికాలనీ పెట్రోల్ బంక్‌లో సిబ్బందికి రాజాం అగ్నిమాపక శాఖ అధికారి పి.అశోక్ బుధవారం అవగాహన కల్పించారు. ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలతో పాటు, ప్రమాదాలు జరిగినప్పు డు మంటలను అదుపు చేసే విధానాన్ని సిబ్బందికి వివరించారు. బంక్ వద్ద దూమపానం చేయరాదని సిబ్బందికి సూచించారు.

చెడువ్యసనాలకు బానిసకావొద్దు


రాజాం సిటీ: మాట్లాడుతున్న సీఐ అశోక్‌కుమార్


బొబ్బిలి: విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న సీఐ సతీష్ కుమార్

రాజాం సిటీ: యువత చెడు వ్యసనాలకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని టౌన్ సీఐ కె.అశోక్‌కుమార్ సూచించారు. బుధవారం స్థానిక జీఎంఆర్ నైరెడ్‌లో శిక్షణార్థులతో సంకల్పంలో భాగంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల బారిన పడి జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని సూచించారు. జీవిత లక్ష్యాలను ఏర్పరుచుకుని శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపయోగించి జీవితంలో మంచిగా స్థిరపడాలని తెలిపారు. కార్యక్రమంలో నైరెడ్ డైరెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచి నడవడికతోనే ఉజ్వల భవిష్యత్

బొబ్బిలి: మంచి నడవడిక, అలవాట్లు, క్రమశిక్షణ కలిగిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సీఐ కె.సతీష్‌కుమార్ అన్నారు. 'చెడుఅలవాట్లు–దుష్ప్రభావం' అనే అంశంపై పట్టణంలోని తాండ్రపాపారాయ జూనియర్ కాలేజ్‌లో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు లోనుకాకుండా వివేకాన్ని కలిగి ఉండాలన్నారు. అలాగే రోడ్లపై వెళ్లినపుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. వివిధ అంశాలపై ప్రసంగిస్తూ విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నాలు చేశారు.

కూటమి మోసాలను ఎండగట్టండి


చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: ఎన్నికల హామీలను అమలు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తున్న కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజ లంతా ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. పట్టణంలోని14వ వార్డులో బుధవారం 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, ఇతర హామీలకు సంబంధించిన పత్రాలను చూపించి, ప్రభుత్వం ఈ హామీలను అమలు చేసిందా, మీకేమైనా పథకాలు అందాయా అని ప్రజలను ప్రశ్నించారు. మాకేమీ అంద లేదని వారు బదులిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు ఇంటి గోపాలరావు, ఎస్.వి. మురళీకృష్ణారావు, బలగ సాయికృష్ణ, వార్డు ఇన్‌చార్జ్ రెడ్డి దామోదరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గొలగాని రమాదేవి, వివిధ వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం


తెర్లాం:వెలగవలసలో ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు


బాడంగి: తెంటువలస సచివాలయ సిబ్బందిని సత్కరిస్తున్న గ్రామపెద్దలు


రేగిడి: సంకిలిలో సచివాలయ సిబ్బందిని సత్కరిస్తున్న పెద్దలు


రేగిడి: ఉపాధ్యాయినిని సత్కరిస్తున్న ఎంఈఓలు,సహోపాధ్యాయులు

తెర్లాం: ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, ఎక్కడైనా ప్రజల మన్ననలు పొందేలా పని చేయాలని మండల వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ అన్నారు. మండలంలోని వెలగవలస ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయులకు, గ్రామ సచివాలయంలో పనిచేసి బదిలీ అయిన ఉద్యోగులను బుధవారం సన్మానించారు.ఈసందర్భంగా వైస్ ఎంపీపీ, స్థానిక పెద్దలు ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది సేవలను కొనియాడారు. గ్రామ సర్పంచ్ చేపేన ఫల్గుణరావు, మాజీ సర్పంచ్ చేపేన శశి భూషణరావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి సత్కారం

బాడంగి: మండలంలోని తెంటువలస గ్రామ సచివాలయంలో పనిచేసి వేరే గ్రామాలకు బదిలీ అయిన సిబ్బందిని తెంటువలస, పెద పల్లి గ్రామాల పెద్దలు బుధవారం ఘనంగా సత్కరించారు.సచివాలయ సిబ్బంది అయిదేళ్లుగా అంకిత భావంతో సేవలందించారని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. తెంటువలస సర్పంచ్ తెంటు చిరంజీవిరావు, పెదపల్లి సర్పంచ్ ప్రతినిధి అవ్వ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆనవరం గ్రామ సచివాలయం నుంచి బదిలీపై వెళుతున్న సిబ్బందిని ఆగ్రామపెద్దలు సన్మానించారు.

సంకిలిలో...

రేగిడి: మండలంలోని సంకిలి గ్రామ సచివాలయంలో గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉద్యోగులను సర్పంచ్ బుడుమూరు పట్టాభి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. స్థానిక పెద్దలు కరణం శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షుడు నారు జనార్దనరావు, పంచాయతీ కార్యదర్శి పోలినాయుడు,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినులకు సన్మానం

రేగిడి: మండల పరిధిలోని నాయిరాలవలస ఎంపీయూపీ పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినులు ఎస్.పద్మకాంతం, ప్రమీల, శాంతికుమారిలను హెచ్ఎం షేక్ కరీం మున్నీసా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఎంఈఓలు ఎం.ప్రసాదరావు, బి.ఎరకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

బాడంగి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఉల్లాసంగా..ఉత్సాహంగా జరిగాయి. ఇంటర్మీ డియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ విజయకుమారి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు.

శక్తిటీమ్‌లు ఏర్పాటుచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రాఘవులు

రేగిడి: ప్రతీ పాఠశాలలోనూ విధిగా బాలికలతో శక్తి టీమ్‌లు ఏర్పాటు చేయాలని చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు సూచించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలలో ఇప్పటికే ఎంపిక చేసిన శక్తి వారియర్స్‌కు బుధవారం అవగాహన కల్పించారు.ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బాలికల రక్షణకోసం శక్తి టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఎస్ఐ పి.నీలావతి, హెచ్ఎంలు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం


రామభద్రపురం:తల్లిపాలతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ పీఓ వరహాలమ్మ


రాజాం : సారథిలో తల్లిపాలవారోత్సవాలు నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

రామభద్రపురం: తల్లిపాలు అమృతంతో సమానమని బాడంగి ఐసీడీఎస్ పీఓ వరహాలమ్మ అన్నారు. స్థానిక అంగన్‌వాడీ సెంటర్–1లో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారం, పిల్లలకు తల్లిపాలు అందించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

●తెర్లాం: స్థానిక అంగన్‌వాడీ సెంటర్–5లో తల్లిపాల వారోత్సవాలు బుధవారం నిర్వహించా రు.తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్త శ్రీదేవిఅవగాహన కల్పించారు.

● రాజాం/రాజాం సిటీ: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్ట ణ పరిధి లచ్చయ్యపేట, మల్లికార్జునకాలనీ అంగన్‌వాడీ కేంద్రాలు, సారధి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.